WWW.EPAPER.MAHAADAILY.COM

Follow: @ANNTELUGU

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

15-03-2025





సీతారామ ప్రాజెక్ట్ తెలంగాణ సాగునీటి

## భవిష్యత్‌కు పునాది

02

### సత్తుపల్లి ట్రంక్, పంప్ హౌస్4 పనులకు గడువు

భూసేకరణ వేగవంతం – జిల్లా కలెక్టర్లకు కఠిన ఆదేశాలు

సీతమ్మ సాగర్ బ్యారేజీ – 600 మెగావాట్ల విద్యుత్ లక్ష్యం

కృష్ణా జలాల అనిశ్చితికి ప్రత్యామ్నాయం సీతారామ ప్రాజెక్ట్

సమీక్ష సమావేశంలో మంత్రులు తుమ్మల, ఉత్తమ్ భేటీ



# రంగు రంగు రబ్బా రబ్బా











పట్టుదల ముందు పర్వతాలు కూడా

## ఓడిపోతాయి!

**పేదరికం అడ్డు... తెలుగు తేజం విజయం అడ్డుకాదు!**

- శిఖరాల్ని అధిరోహిస్తున్న సంకల్పబలం!
- ఎవరెస్టును అధిరోహించేందుకు మనమందరం చేయూతనివ్వాలి!




02

**ఖమ్మం, మహా:** నిర్దిష్ట లక్ష్యం, అపారమైన పట్టుదల, అసాధారణ కృషి... ఇవన్నీ ఉంటే ఎవరికైనా విజయాన్ని సాధించడం ఖాయం. సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టిన యువకుడు మారుతీ కుమార్, తన సంకల్పంతో, పట్టుదలతో ప్రపంచ శిఖరాలను అధిరోహిస్తున్నాడు. చిన్నప్పటి నుంచి ఆర్థిక ఇబ్బందులతో, ఎన్నో అడ్డంకులతో ఎదురు బడ్డా, తన కలలను వదులుకోకుండా ముందుకు సాగాడు. ఇప్పుడు ప్రపంచ అత్యున్నత శిఖరమైన మౌంట్ ఎవరెస్టును అధిరోహించేందుకు సిద్ధమవుతున్నాడు. కానీ, అతని కలను నిజం చేయడానికి కావాల్సిన భారీ ఆర్థిక మద్దతు లేక ఇబ్బంది పడుతున్నాడు. తెలుగు గడ్డ ముద్దుబిడ్డ అయిన మారుతీ కుమార్‌కు అవసరమైన సహాయం అందితే, భారత జెండాను ఎవరెస్టు శిఖరంపై రెపరెపలాడించే రోజు దూరం కాదు!

వైభవంగా శ్రీ తిరుపతమ్మ, గోపయ్య స్వామి

## కల్యాణం

04



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం ధర్మ తండా సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల కల్యాణం వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది పాల్గుణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి కల్యాణం వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంటారు. అందులో భాగంగానే ఈ ఏడాది పౌర్ణమి రోజున శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి కల్యాణ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు

## పట్టుదల ముందు పర్వతాలు కూడా

# ఓడిపోతాయి!









**ఖమ్మం, మహా:** నిర్దిష్ట లక్ష్యం, అపారమైన పట్టుదల, అసాధారణ కృషి... ఇవన్నీ ఉంటే ఎవరికైనా విజయాన్ని సాధించడం ఖాయం. సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టిన యువకుడు మారుతీ కుమార్, తన సంకల్పంతో, పట్టుదలతో ప్రపంచ శిఖరాలను అధిరోహిస్తున్నాడు. చిన్నప్పటి నుంచి ఆర్థిక ఇబ్బందులతో, ఎన్నో అడ్డంకులతో ఎదురు బడ్డా, తన కలలను వదులుకోకుండా ముందుకు సాగాడు. ఇప్పుడు ప్రపంచ అత్యున్నత శిఖరమైన మౌంట్ ఎవరెస్టును అధిరోహించేందుకు సిద్ధమవుతున్నాడు. కానీ, అతని కలను నిజం చేయడానికి కావాల్సిన భారీ ఆర్థిక మద్దతు లేక ఇబ్బంది పడుతున్నాడు. తెలుగు గడ్డ ముద్దు బిడ్డ అయిన మారుతీ కుమార్‌కు అవసరమైన సహాయం అందితే, భారత జెండాను ఎవరెస్టు శిఖరంపై రెపరెపలాడించే రోజు దూరం కాదు!

**పేదరికం... లక్ష్యానికి అడ్డంకి కాలేదు!**

తెలంగాణఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని కృష్ణా జిల్లా ముద్రసూరు అనే చిన్న గ్రామం నుంచి వచ్చిన మారుతీ కుమార్, బాల్యం నుంచే పర్వతారోహణపై ఆసక్తి కనబర్చేవాడు. కానీ, అలాంటి విప్లవాత్మక కలను సాకారం చేయడానికి ఆర్థిక పరిస్థితి సహకరించలేదు. కేవలం కుటుంబ సంపాదన ఆధారపడే జీవితం, వనరుల కొరత - ఇవన్నీ అతని కలలను బంధించేందుకు ప్రయత్నించాయి. అయితే, మారుతీ కుమార్ వెనుదిరిగి చూడలేదు. సమాజం నుంచి సహాయం కోరే సంకోచాన్ని దాటి, తన కల గురించి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశాడు. విరాళాలు సేకరించి, తన శిక్షణకు కావాల్సిన నిధులను సమకూర్చుకున్నాడు. ఈ క్రమంలో మారుతీ కుమార్ తన లక్ష్యాన్ని నెరవేర్చడానికి ఉపయోగించిన మార్గం యువతకు గొప్ప స్ఫూర్తి.

**ఒకటి కాదు... ప్రపంచంలోని ఎన్నో శిఖరాలపైనే మారుతీ కాలి ముద్ర!**

ఈ యువ వీరుడు తన పర్వతారోహణ ప్రయాణాన్ని కేవలం ఒక శిఖరంతో ఆపలేదు. మౌంట్ కిలిమంజారో (ఆఫ్రికా,5,895 మీటర్లు) - తన మొదటి ఘనత. ఎల్‌బ్రస్ (యూరప్, 5,642 మీటర్లు) - రష్యా అత్యున్నత శిఖరం. అకోన్కాగ్వా (దక్షిణ అమెరికా, 6,961 మీటర్లు)

**భయంకరమైన ఎత్తు. తదుపరి లక్ష్యం – మౌంట్ ఎవరెస్టు (8849 మీటర్లు)!**

ఈ ప్రయాణాన్ని చూసినప్పుడే మారుతీ కుమార్ సాధించిన ఘనత ఎంత అసాధారణమో అర్థమవుతుంది.

**సామాజిక సేవకు మరోపుడు తలొగ్గే విధంగా మారుతీ నూతన ప్రతిజ్ఞ**

పర్వతారోహణ అంటే కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, అది సమాజానికి స్ఫూర్తి ఇవ్వాల్సిన ఒక ప్రయాణం కూడా. మారుతీ కుమార్ తన కలను సాకారం చేసుకున్న ప్రతిక్షణాన్ని సమాజానికి అంకితం చేస్తున్నాడు.

### ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు అండగా నిలవాలి!

**ఎవరెస్టును అధిరోహించేందుకు సుమారు రూ. 50 లక్షల ఖర్చు అవసరం. ఇప్పటివరకు కొంత మొత్తం సేకరించగలిగినా, ఇంకా పెద్ద మొత్తం అవసరం. ఇది సాధారణ కుటుంబానికి భారం. అందుకే, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, క్రీడా సంఘాలు, ప్రైవేట్ సంస్థలు, అన్నీ కలిసి ఈ యువకుడి కలను సాకారం చేయడానికి ముందుకు రావాలి.ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల క్రీడా శాఖలు, కార్పొరేట్ కంపెనీలు, సామాజిక సేవా సంస్థలు ముందుకు వస్తే, తెలుగువారి ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పే అవకాశం లభిస్తుంది. ప్రతి యువకుడు తన కలను నెరవేర్చడానికి మారుతీ కుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. సాధ్యమేనని నమ్మి ముందుకు సాగాలి. ఎవరెస్టును అధిరోహించాలన్న మారుతీ కుమార్ కలను మేమందరం కలగా భావించి, మనం కూడా అతనికి సహాయం చేద్దాం.**

తనకు వచ్చిన విరాళాల్లో కొంత భాగాన్ని మహిళా విద్యాభివృద్ధికి వినియోగించాలని నిర్ణయించుకున్నాడు. మారుతీ కుమార్ మాటల్లో చెప్పాలంటే - "ఒక బాలికను చదివిస్తే, ఒక కుటుంబాన్ని మారుస్తాం. ఒకే ఒక్క విద్యార్థిని విద్యా బాటలో నిలబెడితే, సమాజాన్ని ముందుకు తీసుకెళ్లినట్లే!" ఈ స్థాయిలో సమాజ సేవ గురించి ఆలోచించే మారుతీ కుమార్‌కు మేమందరం మద్దతుగా నిలవాలి.



## సీతారామ ప్రాజెక్ట్ తెలంగాణ సాగునీటి

# భవిష్యత్‌కు పునాది

**ఖమ్మం, మహా:** తెలంగాణ సాగునీటి రంగంలో కీలక మైలురాయిగా నిలుస్తున్న సీతారామ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు, భూగర్భ జలాలను సంరక్షించే అవకాశం ఉంది. ప్రాజెక్ట్ పురోగతిని సమీక్షించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. సత్తుపల్లి ట్రంక్ పనులు, భూసేకరణ సమస్యలు, ప్రాజెక్ట్ నాణ్యత, ఖర్చు నియంత్రణ, భవిష్యత్ ప్రణాళికలు వంటి అంశాలపై మంత్రులు సమగ్ర చర్చ నిర్వహించారు.

**సీతారామ ప్రాజెక్ట్ పురోగతి పై సమగ్ర సమీక్ష**

ఈ సమీక్షలో ప్రాజెక్ట్ పనులు ఎంత దూరం వచ్చాయో అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతానికి సత్తుపల్లి ట్రంక్ పనులు కొనసాగుతుండగా, మిగిలిన పనులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. భూసేకరణ సమస్యలు, నిధుల వెచ్చింపు, నిర్మాణ పనుల నాణ్యత వంటి అంశాలపై మంత్రులు ప్రగాఢంగా చర్చించారు. ముఖ్యంగా సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను వినియోగించి, ఉమ్మడి ఖమ్మం జిల్లాను సాగునీటి పరంగా స్వయంసంపూర్ణంగా మార్చాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది.

**సత్తుపల్లి ట్రంక్, పంప్ హౌస్-4 నిర్మాణానికి గడువు**

సమీక్షలో సత్తుపల్లి ట్రంక్ పనులను 2025 చివరి నాటికి పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, ప్రాజెక్ట్‌లో కీలకమైన పంప్ హౌస్ 4 నిర్మాణాన్ని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోపే పూర్తిచేయాలని నిర్ణయించారు. ఈ రెండు నిర్మాణాలు పూర్తయితే ప్రాజెక్ట్ వేగంగా ముందుకు సాగనుంది. ప్రాజెక్ట్ పనులను నాణ్యతా ప్రమాణాలతోనే ముందుకు తీసుకెళ్లాలని, అనవసరంగా ఖర్చులు పెరగకుండా అధికారులు నిరంతరంగా సమీక్షించాలనే అంశాన్ని మంత్రులు ప్రత్యేకంగా స్పష్టం చేశారు.

**భూసేకరణ సమస్యల పరిష్కారానికి కఠిన ఆదేశాలు**

ప్రాజెక్ట్ ముందుకు సాగడంలో ప్రధాన అడ్డంకిగా మారుతున్న భూసేకరణ సమస్యల పరిష్కారానికి మంత్రులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. విలంబం జరగకుండా రైతులకు తగిన పరిహారం అందించడంతోపాటు, న్యాయపరమైన సమస్యలు తక్కువ కాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూసేకరణ పూర్తయితే ప్రాజెక్ట్ పనులన్నీ నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తయ్యే అవకాశం ఉంది.

**సీతమ్మ సాగర్ బ్యారేజీ – తెలంగాణకు భారీ విద్యుత్ కేంద్రం**

సీతారామ ప్రాజెక్ట్ లో భాగంగా సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మాణాన్ని వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ బ్యారేజీ ద్వారా 500600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బ్యారేజీ పూర్తి అయితే ఖమ్మం జిల్లాలో సాగునీటి అవసరాలు తీర్చటమే కాకుండా, తెలంగాణ రాష్ట్రానికి అదనపు విద్యుత్ సామర్థ్యం కూడా లభించనుంది.

**సీతారామ ప్రాజెక్ట్ భవిష్యత్ సాగునీటి భద్రతకు మార్గదర్శకం**

భవిష్యత్‌లో కృష్ణా జలాలు అనిశ్చితంగా మారితే, సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు స్థిరీకరణకు సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన ఆదారం కానుందని మంత్రులు వివరించారు. జూలూరు పాడు టన్నెల్ పూర్తయితే, పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి నీరు చేరుతుంది. దీని ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.


**రైతుల సంక్షేమానికి కట్టుబడి మంత్రుల భేటీ**

రైతుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, సాగునీటి వృద్ధికి మరింత బలమైన ప్రణాళికలు రూపొందించేందుకు వ్యవసాయ, నీటిపారుదల శాఖ మంత్రులు ఉమ్మడిగా సమీక్ష నిర్వహించారు. రైతుల ప్రయోజనాల కోసం, ప్రాజెక్ట్ పనులను నిర్దేశిత గడువులో పూర్తిచేసేందుకు తగిన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**మంత్రుల హామీ**

సీతారామ ప్రాజెక్ట్ పూర్తయిన తరువాత, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి కొరత ఉండదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. పంప్ హౌస్, బ్యారేజీ, ఇతర నిర్మాణాలు వేగంగా పూర్తి చేసి రైతాంగానికి మేలు చేకూర్చుతామని, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ పనులు నిర్దేశిత గడువులోనే పూర్తవ్వాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని మంత్రులు స్పష్టం చేశారు.

మహా పత్రిక
ANN తెలుగు
Follow: @ANNTELUGU
15-03-2025 | శనివారం, హైదరాబాద్
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా - మెచ్చా నాగేశ్వరరావు

### స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**అశ్వారావుపేట, మహా:** బిఆర్ఎస్ అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం అశ్వారావుపేట మండలం మామిళ్లవారి గూడెంలో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు. అనంతరం వనపర్తి మోహన్ రావు నివాసంలో స్థానిక పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికి వదిలేయడంతో ప్రజలు మోసపోయిన భావనలో ఉన్నారు అని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ సిద్ధంగా ఉంటుంది. కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలి అని



పిలుపునిచ్చారు. నేడు కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో గౌరవం దక్కేలా చూస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జుజ్జూరి వెంకన్నబాబు, మోహన్ రెడ్డి, చిన్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మంటపుట్టిస్తున్న ఎండలు


- ఖమ్మం జిల్లాలో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- వ్యవసాయం, ప్రజా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం
- తాపనానికి తట్టుకునేందుకు ప్రభుత్వ సూచనలు
- రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం

**ఖమ్మం, మహా:** తెలంగాణలో వేసవి తన తీవ్రతను ప్రదర్శిస్తూ జనజీవనాన్ని అతలాకుతలం చేస్తోంది. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని పలు మండలాల్లో ఉష్ణోగ్రతలు $40^{0}C$ దాటి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. తెలంగాణ అభివృద్ధి ప్రణాళికా సంఘం విడుదల చేసిన తాజా వాతావరణ గణాంకాల ప్రకారం, వైరా, ముదిగొండ, సింగరేణి, సత్తుపల్లి, పెనుబల్లి, మధిర సహా పలు ప్రాంతాల్లో తీవ్ర తాపాన్ని నమోదు చేశారు.

**ఖమ్మం జిల్లాలో ఎండల బీభత్సం**

తాజా నివేదికల ప్రకారం, ఖమ్మం జిల్లాలోని వైరా ($40.8^{0}C$), ముదిగొండ పమ్మి ($40.6^{0}C$), సింగరేణి కరేపల్లి ($40.4^{0}C$), సత్తుపల్లి గంగారం ($40.4^{0}C$), పెనుబల్లి ($40.3^{0}C$) ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వీటితో పాటు మధిర ($40.1^{0}C$), వేమ్సూరు ($40.1^{0}C$), రఘునాథపాలెం ($40.3^{0}C$) ప్రాంతాలు కూడా అధిక తాపాన్ని చవిచూశాయి. ఈ తీవ్ర వేడి కారణంగా సాధారణ ప్రజల జీవనం దెబ్బతింటోంది. ఉదయం 10 గంటల నుంచే సూర్యుడి మండిపోతున్న రష్మిలు ప్రజలను ఇళ్లలోనే ఉండేలా చేస్తున్నాయి. మధ్యాహ్నం సమయంలో రోడ్లపై జనసంచారం తక్కువగా కనిపిస్తోంది.

**వ్యవసాయంపై తీవ్ర ప్రభావం**



ఖమ్మం జిల్లా ఒక వ్యవసాయ ప్రాధాన్యత కలిగిన ప్రాంతం. అధిక ఉష్ణోగ్రతల కారణంగా పంటలు ఎండిపోతున్నాయి. ముఖ్యంగా మిర్చి, మొక్కజొన్న, వరి పంటలు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నాయి. నీటి లభ్యత తగ్గిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. భూగర్భజలాలు వేగంగా క్షీణిస్తున్నాయి. పశువుల ఆరోగ్యంపైనా ఈ ఎండ ప్రభావం చూపుతోంది. కొన్నిచోట్ల తాగునీటి కొరత ఏర్పడటంతో పశువులకు తగినంత తాగునీరు దొరకడం లేదు.

**ప్రజా ఆరోగ్యం ప్రమాదంలో**

వడదెబ్బ కేసులు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఎక్కువగా బయట తిరిగే కార్మికులు, వృద్ధులు, పిల్లలు ఈ వేడికి ఎక్కువగా గురి అవుతున్నారు. ఇప్పటికే హీట్ స్ట్రోక్ లక్షణాలతో కొందరు ఆసుపత్రులను ఆశ్రయించినట్టు సమాచారం.

**వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

ఎక్కువగా నీరు తాగడం, గాలిపోసే బట్టలు ధరించడం, మధ్యాహ్నం భయటికి వెళ్లడం తగ్గించడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం.

**ప్రభుత్వ చర్యలు & వాతావరణ శాఖ హెచ్చరికలు**

ఈ విపరీతమైన వేడి దృష్ట్యా ప్రభుత్వం ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా రైతులకు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా చేసుకోవాలని సూచనలు అందించాయి. ఖమ్మం నగరంలో మునిసిపల్ అధికారులు నగరంలోని ప్రధాన కూడళ్లు, ఆసుపత్రులు, బస్టాండ్లు వద్ద తాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. వాతావరణ శాఖ ప్రకారం, రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని సూచిస్తున్నారు.

**తెలంగాణలో వేసవి దారుణంగా విరుచుకుపడుతుండటంతో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఖమ్మం జిల్లా ప్రజలు ఎండల దాటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రజలు స్వీయజాగ్రత్తలు పాటిస్తే, వేడి ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చు. ప్రభుత్వమే కాకుండా, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని రక్షించుకునే చర్యలు తీసుకోవడం చాలా అవసరం.**

## రోగులకు పండ్లు పాలు పంపిణీ



**నేలకొండపల్లి, మహా:** ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యాక్షుడు తోళ్ల సురేష్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ హస్పిటల్ లో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. తొలుత మండల కేంద్రంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు గ్లూకోస్ వాటర్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...అభిమానులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు



కనకపూడి రవి, శ్రీనివాస్, రాయబారపు గురవయ్య. తోళ్ల నాగేశ్వరరావు, పవన్ కళ్యాణ్, ఎస్.కె.ఖాసిం. పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేదోక్తంగా అష్టలక్ష్మి యాగ అగ్ని ప్రతిష్ట కార్యక్రమం

**మహా, భద్రాచలం:** ప్రముఖ పుణ్య క్షేత్రం భద్రాచలం సమీప ఆంధ్రా అల్లూరి జిల్లా యటపాక మండలం ఉష్ణ గుండాల సమీపంలో ఈ నెల 23 వరకూ జరుగనున్న శ్రీ అష్టలక్ష్మి యాగంలో భాగంగా శుక్రవారం(ఉత్తర ఫల్గుణి నక్షత్రం రోజు)అగ్ని ప్రతిష్టా కార్యక్రమం వేదోక్తంగా జరిగింది.శ్రీ అష్ట లక్ష్మి పీఠాధిపతి పీతాంబరం రఘునాథా చార్యుల ప్రత్యక్ష పర్యవేక్షణలో యజ్ఞాచార్య రఘు పుంగవా చార్యులు, పొడిచేటీ రామ చంద్రాచార్యులు, గొట్టుపుల్ల సీతారామాచార్యుల తో పాటు వివిధ పుణ్య క్షేత్రాల నుంచి తరలివచ్చిన రుత్వికులచే అగ్ని ప్రతిష్టా కార్యక్రమం జరిగింది.ఇందులో భాగంగా తొలుత విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం జరిగాయి.అనంతరం అరణి(చెక్క)తీసుకొని వేద మంత్రాల నడుమ అగ్ని మధనం చేశారు. ప్రజ్వరిల్లిన అగ్ని దేవుని ఆయా గుండాల లో ప్రతిష్టించారు.అలాగే అమ్మవారి మూల మంత్రం హవనం,భక్తులచే కృష్ణాష్టకం పఠనం జరిపించారు. తిరుప్పావై(30 పాసురాల) సేవాకాలం,



విన్నపాలు నిర్వహించారు. స్వామి ప్రవచనంలో భాగంగా అగ్ని ప్రతిష్ట వైభవాన్ని(అగ్ని దేవుని పూజ వల్ల లభించే రెండు ఐశ్వర్యాలను)చక్కగా వివరించారు.చివరిగా పూర్ణాహుతి,తీర్థ గోష్ఠి తో ఉదయం వేళ కార్యక్రమాలు ముగిశాయి. సాయంకాల యాగశాల ఆరాధనల్లో భాగంగా సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో యాగం నిర్వాహకులు కొండిశెట్టి నాగేశ్వరావు,గాదె మాధవరెడ్డి, భాస్కరరావు, రామ్ రెడ్డి, కంభంపాటి సురేష్ కుమార్,యశోద నగేష్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామయ్య కళ్యాణ పనులు ప్రారంభం

## తలంబ్రాలు కలిపేందుకు పోటెత్తిన భక్తులు , ఘనంగా వసంతోత్సవం, డోలోత్సవం

**మహా, భద్రాచలం :** భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 శ్రీరామ నవమి నాడు భద్రాద్రి లోని మిథలా స్టేడియంలో నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణానికి శుక్రవారం పాల్గుణ పూర్ణిమ నాడు పెండ్లి పనులు ప్రారంభం అయ్యాయి. పసుపు కొట్టి తలంబ్రాలు కలిపే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తాము ఎంతో భక్తితో గోటితో వలిచిన బియ్యాన్ని శిరస్సు పై ధరించి, గిరిప్రదక్షణ గావించి తలంబ్రాలలో కలిపారు.



**ఘనంగా వసంతోత్సవం, డోలోత్సవం**


హోలీ పూర్ణిమ సందర్బంగా భద్రాచలం రామాలయంలో స్వామి వారికి వసంతోత్సవం, డోలోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారికి సహస్ర దారతో ప్రత్యేక స్నపనం నిర్వహించారు. అనంతరం స్వామివారిని అలంకరించి ఉయ్యాలలో వేంచేపు చేసి డోలోత్సవం కన్నుల పండువగా జరిపారు. స్వామి వారికి నక్షత్ర, కుంభ హరతులను సమర్పించారు. వసంతోత్సవంలో భాగంగా ప్రధాన ఆలయంలోని ధ్రువ మూర్తులకు, ఆంజనేయ స్వామి వారికి, లక్ష్మి తాయారు అమ్మవారికి వసంతాన్ని శాస్త్రోక్తంగా చల్లి అనంతరం భక్తులపై వసంతోత్సవం చిహ్నంగా పసుపు నీళ్లు చల్లారు.

# వైభవంగా

## శ్రీ తిరుపతమ్మ,గోపయ్య స్వామి కల్యాణం

### తరలివచ్చి కనులారా తిలకించిన వందలాది మంది భక్తులు







**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం ధర్మ తండా సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల కల్యాణం వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది పాల్గుణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి కల్యాణం వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంటారు. అందులో భాగంగానే ఈ ఏడాది పౌర్ణమి రోజున శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి కల్యాణ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు చిలకమర్రి స్వామినాథ్ వారి బృందం రంగబాలాజీ, సందీప్ స్వామి, కోయిల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో కల్యాణం జరిపించారు. ముందుగా గణపతి పూజ, గౌరీ పూజ చేసిన అర్చకులు జిలకర బెల్లం అనంతరం స్వామివారికి కల్యాణ నిర్వహించారు. పదుల సంఖ్యలో దంపతులు పీటలపై కుర్చోని స్వామి వారి కల్యాణం జరిపించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామములోని భక్తులు మాజీ సర్పంచ్ పీపీలి బిక్షం దంపతులు మరియు తండా లోని ప్రజలు దేవాలయ కమిటీ నెంబర్లు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఎండలు మండుతున్నందున మంచి నీటి సౌకర్యం తో పాటు భారీగా టెంట్లు వేశారు. కల్యాణం అనంతరం గిరిజనులు నృత్యాలు చేశారు. భక్తి పాటలకు డ్యాన్స్ లు వేశారు. ఈ కార్యక్రమంలో కల్యాణ నిర్వహాకులు వడ్తియా లచ్చిరాం, జర్పుల వీరన్న, జర్పుల భద్రు, చెరుకుపల్లి వీరయ్య, జర్పుల బీక్యా, జర్పుల భద్రు, కిరణ్మయి, జర్పుల కృష్ణగోజి, జర్పుల ధర్మసరిత, జర్పుల బిక్షం ప్రమిళా, వస్తాయా శంకర్అరుణ, కొమ్ము మల్లయ్యవీరమ్మ దంపతులు ఫీటలపై కుర్చున్నారు. జర్పుల బిక్షం, జర్పుల ధర్మ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు.



# అర్చకులతో వివాదం అవాస్తవం

**మహా, భద్రాచలం :** భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో అర్చకులకు, ఈ ఓ కు మధ్య వివాదం చోటుచేసుకుందని జరుగుతున్న ప్రచారం అవాస్తవం అని రామాలయం కార్యనిర్వాహణాధికారి రమాదేవి తెలిపారు. ఈ మేరకు కల్యాణ పనులు ప్రారంభానికి అంకురార్పణ ఎందుకు ఆలస్యం అయుందో వివరిస్తూ, ఆలయ ప్రధాన అర్చకులు విజయ రాఘవ చార్యులు, స్థానాచార్యులు స్థల సాయి తో కలిసి ఒక వీడియో విడుదల చేశారు. కళ్యాణ పనులలో కీలకంగా వ్యవహారించాల్సిన బ్రహ్మ ఆలయ ఉప ప్రధాన అర్చకులు అమరావది వెంకట శ్రీనివాస రామానూజం ను కొన్ని కారణాలతో పర్ణశాల రామాలయం కు బదిలీ చేయడం జరిగిందని, బ్రహ్మ లేకుండా అంకురార్పణ జరుపకూడదని వైదిక కమిటీ తెలపడంతో పరిపాలన పరంగా అనుమతులు తీసుకుని అంగీకారం తెలపడం జరిగిందని, అందుకే గురువారం సాయంత్రం అంకురార్పణ కొద్దిగా ఆలస్యం అయినా.. అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు. స్థానాచార్యులు స్థలసాయి మాట్లాడుతూ, ఆలయంలో ఏడాది పొడవునా జరిగే ఉత్సవాలకు ఆచార్య, బ్రహ్మ, ఋత్విక్ లను ముందే నిర్ణయస్తామని, ఆ సంవత్సరంలో జరిగే ప్రతి ఉత్సవం ఆచార్య, బ్రహ్మ లేకుండా నిర్వహించకూడదని ఈ ఏడాది జరిగే ఉత్సవాలకు ఆచార్యగా ప్రధాన అర్చకులు విజయ రాఘవా చార్యులు, బ్రహ్మ గా ఉప ప్రధాన అర్చకులు అమరవాది వెంకట శ్రీనివాస రామానూజం వ్యవహిరిస్తారని అన్నారు.అధికారులకు ఈ విషయం అవగాహన లేకపోవడం చేత బ్రహ్మ పాల్గొనేందుకు అనుమతి ఇవ్వడం ఆలస్యం అయుందని అందుకే అంకురార్పణ కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభం అయినా వైభవంగా జరిగిందని పేర్కొన్నారు. శుక్రవారం వసంతోత్సవం, డోలోత్సవం కార్యక్రమాలు కూడా కన్నుల పండువగా నిర్వహించడం జరుగుతుందని, అపోహలు నమ్మవద్దని కోరారు.



## ఎంపీ వద్దిరాజు పర్వతారోహకుడు మోతీకుమార్ కు

# అభినందనలు

**ఖమ్మం, మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పర్వతారోహకుడు బర్మావత్ మోతీకుమార్ ను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వీ.ఎం.బంజారా నివాసి రాంజా కుమారుడు మోతీకుమార్ పర్వతారోహణపై ఆసక్తిని పెంచుకుని గతంలో దక్షిణాఫ్రికాలోని కిలిమంజారో,రష్యాకు చెందిన ఎల్ బ్రూజ్ 40 పర్వతాలను అధిరోహించారు.బీపీఈడీ పూర్తి చేసిన ఆయన రానున్న ఏప్రిల్,మే మాసాలలో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడానికి సంసిద్ధం అవుతున్నారు.ఈ సందర్బంగా ఎంపీ రవిచంద్రను ఖమ్మంకు చెందిన రాపర్తి రాజా,ఆర్.అచ్యుత్,వశిష్ఠ,రాపర్తి పోన్విత్ సాయిలతో పాటు కలిశారు.మోతీకుమార్ కు ఎంపీ వద్దిరాజు అభినందనలు తెలుపుతూ శాలువాతో సత్కరించి తన ఆశీస్సులు అందజేశారు.

## అంబరాన్నింటిన

# హోలీ సంబురాలు

**నేలకొండపల్లి, మహా :** మండలం లోని వివిధ గ్రామాలలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటేలా నిర్వహించారు. గ్రామాలలో యువత రంగులు చల్లుకుంటూ..హోలీ పండుగ ను ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. యువత, చిన్నారులు రహదారుల వెంట రంగుల కేళి ని అత్యంతం వైభవంగా జరుపుకున్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు గుండా బ్రహ్మం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరిపారు. కొత్తా కిరణ్, అర్వపల్లి వేణు, తూములూరి సీతారాములు తదితరులు పాల్గొన్నారు. సింగారెడ్డిపాలెం' లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాయినవీన్, బాబి, శ్యామ్, గోపి, మహేష్, జగదీష్, రమేష్, వాసు, రాచకొండ అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా ప్రారంభమైన అంకమ్మ జాతర



నేలకొండపల్లి, మహా: మండలం లోని చెరువుమాధారం గ్రామంలో శ్రీ అంకమ్మ జాతర శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. తొలిరోజు జల బిందెల కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. భక్తి శ్రద్ధల నడుమ అంకమ్మ మాలధారుల ఇరుముళ్లు అమ్మవారి నిధికి ఎక్కుట కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో యువత, చిన్నారులు నృత్యాలు చేస్తూ దేవాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జాతర ను తిలకించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవూరి శ్రీనివాసరెడ్డి, కనమర్లపూడి రాము, తుమ్మా ధన మూర్తి, ఆకుల వెంకటేశ్వర్లు, ఆకుల మల్లేష్, అమరగాని యల్లయ్య, నాగవెల్లి * తిరుమలరెడ్డి, గుంజి రవి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ యువతకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ

## శిక్షణ పూర్తయిన వారికి శాశ్వత లైసెన్స్

- భారీవాహనాలు, తేలికపాటి వాహనాల శిక్షణ
- ఉచిత భోజన వసతి సౌకర్యాలతో ప్రాక్టికల్ శిక్షణ
- మార్చి పదిహేనునుండి ముప్పై ఒక్కటవరకు దరఖాస్తుల స్వీకరణ

ఖమ్మం, మహా: తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ బీసీ యువతీ యువకులకు శిక్షణ ఇచ్చి, ఉద్యోగ అవకాశాలను పెంచేలా ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది. తెలంగాణ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సహకారంతో హకీంపేట్, హైదరాబాద్ లో భారీ వాహనాలు, తేలికపాటి వాహనాల శిక్షణను ప్రారంభించింది. ఈ శిక్షణ పూర్తయిన అభ్యర్థులకు శాశ్వత లైసెన్స్ ఉచితంగా అందించనున్నారు. అదనంగా, ఉచిత భోజన వసతి సదుపాయాలు కూడా అందించనున్నట్లు అధికారులు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇదొక అద్భుత అవకాశంగా మారనుంది. ఈ కోర్సులో ముప్పై ఎనిమిది రోజులు (మూడు వందల నాలుగు గంటలు) పాటు శిక్షణ అందించనున్నారు. అభ్యర్థులకు ప్రాక్టికల్ నైపుణ్యం, వాహన నియంత్రణ, రోడ్డు నిబంధనలు, ప్రథమ చికిత్స తదితర అంశాలు నేర్పించనున్నారు. ఈ శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సదుపాయాలు అందించనున్నారు. తేలికపాటి వాహనాలకు పదహారు నుండి నలభై ఐదు సంవత్సరాలు, భారీవాహనాలకు ఇరవై నుండి నలభై ఐదు సంవత్సరాలు కలిగి ఉండాలి.

**కనీసం ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలి.**

ఆధార్ గుర్తింపు కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం గ్రామీణ ప్రాంతం వారికి ఒకటిన్నర లక్ష రూపాయలు లోపు, పట్టణ ప్రాంతం వారు రెండు లక్షల రూపాయలు లోపు కలిగి ఉండాలి. అదేవిధంగా మూడు పాస్‌పోర్టు పరిమాణం ఉన్న చిత్రాలు, తేలికపాటి వాహనాల అభ్యర్థులకు తాత్కాలిక లైసెన్స్, భారీవాహనాల అభ్యర్థులకు తాత్కాలిక లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి.

**దరఖాస్తు విధానం**

ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో మార్చి పదిహేనునుండి ముప్పై ఒక్కటవరకు ఉదయం పది గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు అభ్యర్థులు తమ పత్రాలు సమర్పించవచ్చు. ఈ డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ట్రాన్స్‌జెండర్లు కూడా వినియోగించుకోవచ్చని తెలంగాణ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఉపాధ్యక్షుడు, నిర్వహణ సంచాలకులు డాక్టర్ మల్లయ్యబట్టు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత పూర్తిగా వినియోగించుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి. జ్యోతి తెలిపారు.

# మార్క్సిజమే సరైన మార్గం

- సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి
- సిపిఐ ఎం ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ 142వ వర్ధంతి సభ



మహా, భద్రాచలం : సమస్త మానవాళికి మార్క్స్ రాసిన గ్రంథమే మార్గదర్శమని మానవ కళ్యాణానికి మార్క్సిజమే మార్గమని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్ బి నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్ల్ మార్క్స్ 142వ వర్ధంతి సభలో ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా రానున్న ఆర్థిక సంక్షోభానికి మార్క్స్ గ్రంథమే ప్రత్యామ్నాయం అని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యుద్ధాలకు సామ్రాజ్యవాదాలు అవలంబిస్తున్న ఆర్థిక విధానాలే కారణమని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను సమీకరించి పోరాటాలను నిర్మించడమే మార్క్స్ కు ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ వర్ధంతి సభకు సిపిఐఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు అధ్యక్షత వహించగా పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట్రామారావు, డి సీత లక్ష్మి, సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాసరావు, కుంజా శ్రీనివాస్, సంద్ర భూపేంద్ర, కోరాడ శ్రీనివాసరావు, రవి, డి రామకృష్ణ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

మధిర, మహా : మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ లో ఉన్న జీతాలు, పీ ఎఫ్, బకాయిలు, మధిర మున్సిపల్ అధికారులు తక్షణమే చెల్లించాలి అని సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవి డిమాండ్ చేశారు మధిర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ ) మహాసభ ఉప్పునూరు శ్రీను, గద్దల లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవి ఏఐటీయూసీ మధిర డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు హాజరైనారు. ఈసందర్భంగా బెజవాడ రవి మాట్లాడుతూ మధిరమున్సిపాలిటీ లో పనిచేసే కార్మికులకు గత పాలక వర్గాలు, గతంలో ఇక్కడ పనిచేసిన కమిషనర్ల నిర్లక్ష్యం వలన కార్మికులకు పీ ఎఫ్, ఈ ఎస్ ఐ బకాయిలు కట్టకపోవడం వలన కార్మికులు తీవ్రంగా నష్టపోయినారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పుడున్న కమిషనరైన కార్మికుల ఆవేదన అర్థం చేసుకొని పెండింగలో ఉన్న జీతాలు, ఇతర బకాయిల్ని మార్చి నెలాఖరువరకు చెల్లించేలా చర్యలు చేపట్టాలని మహాసభ వేదికనుండి డిమాండ్ చేసారు. ఈ మహాసభలో మధిర మున్సిపాలిటీ లో 15మందితో నూతన కమిటీని కార్మికులు ఎన్నుకొన్నారు. అందులో గౌరవ అధ్యక్షులుగా బెజవాడ రవి, అధ్యక్షులుగా చటారీ నాగేంద్రం, కార్యదర్శి గా పుల్లూరి నరేష్, కోశాధికారిగా తగరం బాబు, కార్యవర్గ సభ్యులుగా గోవర్ధనరెడ్డి, సుందరావు, బాబు, మార్తమ్మ, జి మార్తమ్మలను ఎన్నుకోవడం జరిగింది. వెంటనే మున్సిపాలిటీ పాలకవర్గం కార్మికుల పెండింగుల బిల్లులు విడుదల చేయకపోతే ప్రజా పోరాటాలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు



## పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో కళ్యాణ తలంబ్రాలు బుకింగ్

- అంతరాలయ అర్చన పరోక్ష సేవకు రు. 450
- తలంబ్రాలు పొందడానికి రు. 150

మహా, భద్రాచలం : శ్రీరామ నవమి నాడు భద్రాద్రి పుణ్యక్షేత్రంలో నిర్వహించే శ్రీసీతా రాముల కళ్యాణ తలంబ్రాలను తెలంగాణా రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి అందించేందుకు పోస్టల్ డిపార్ట్మెంట్ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఖమ్మం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ వీరభద్ర స్వామి, భద్రాచలం పోస్ట్ మాస్టర్ బి వి రామ్మోహనరావు తెలిపారు. ముత్యాల తలంబ్రాల కొరకు రు. 150,అంతరాలయ అర్చనతో పాటు తలంబ్రాలు పొందే పరోక్ష సేవ కొరకు రు. 450 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సేవలు ఉపయోగించుకునే వారు ఏప్రిల్ 1 నుండి సమీప పోస్ట్ ఆఫీస్ లో ఆర్డర్ ఫారం లో వారి పేరు, గోత్రం, చిరునామా నింపి డబ్బులు చెల్లించాలని కోరారు.

మహా పత్రిక
ANN తెలుగు

# రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం

## మంచుకొండ ఎత్తిపోతల పనులు వేగవంతం చేయాలి

- మార్చి 25 నాటికి పనులు పూర్తి చేయండి
- ప్రాజెక్టు పనులపై మంత్రి తుమ్మల సమీక్ష





**ఖమ్మం, మహా:** రాష్ట్రంలోని సాగు భూములను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా మంచుకొండ ఎత్తిపోతల పథకం నిర్మాణం చేపట్టామని, దీని పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయడం అత్యవసరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు రైతుల జీవనోపాధిని మెరుగుపరిచే అద్భుత వ్యవసాయ దిశగా నిలవాలంటే, పనులు శీఘ్రంగా, నాణ్యతతో పూర్తి చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాజెక్టు పురోగతిని సమీక్షిస్తూ, పని వేగం, నిర్మాణ నాణ్యత, సాగునీటి సరఫరా వ్యవస్థ అభివృద్ధి వంటి అంశాలపై అధికారులతో సమాలోచనలు జరిపారు. రైతుల సాగునీటి అవసరాలను తీర్చడానికి మంచుకొండ ఎత్తిపోతల పథకం కీలకమైనదని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఏ చిన్న లోపం కూడా రైతులకు తీవ్రంగా దెబ్బతీస్తుందని, కావున పనులన్నీ అత్యున్నత ప్రమాణాలతో ఉండాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. "ఈ ప్రాజెక్టు పూర్తి అయితే, ఖమ్మం పరిధిలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వస్తుంది. రైతుల కష్టాలను తీరుస్తుంది. అందుకే పనులు వేగంగా, నాణ్యతతో జరగాలి. కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు సమన్వయంతో పనిచేయాలి", అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో ప్రెజర్ మెయిన్స్, మోటార్ల ఏర్పాటు, కంట్రోల్ ప్యానెల్స్, ల్యాబ్ నిర్మాణం వంటి కీలక అంశాల పురోగతిని మంత్రి స్వయంగా పరిశీలించారు. అధికారులను ప్రశ్నిస్తూ, అనుకున్న గడువులో పనులు పూర్తవుతాయా అనే దానిపై సమగ్ర సమాచారం కోరారు.

**పూర్తి సమయరేఖ – నిర్దేశిత గడువులో ప్రాజెక్టు పూర్తి**

ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ అధికారులు మంత్రికి వివరణ ఇచ్చారు. మార్చి 17 నాటికి ప్రాజెక్టు మొదటి స్లాబ్ నిర్మాణం పూర్తి చేయనున్నారు. మార్చి 25 నాటికి ప్రెజర్ మెయిన్స్ పనులు పూర్తవుతాయని అధికారుల హామీ. అనంతరం నాగార్జునసాగర్ కాలువ నుంచి నీటిని విడుదల చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేస్తామని తెలిపారు. మంత్రి అధికారులకు కఠినమైన సూచనలు చేస్తూ, "పనులు ఎంత త్వరగా పూర్తవుతాయో, రైతులకు నష్టమేలకుండా ఎలా ముందుకు వెళ్తారో స్పష్టమైన కార్యాచరణ ఉండాలి" అని స్పష్టం చేశారు. ప్రాజెక్టు పనుల కారణంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, అవసరమైన చోట్ల మార్పులు చేయాలని మంత్రి సూచించారు. "ప్రాజెక్టు నిర్మాణంలో రైతుల భాగస్వామ్యం కూడా ఉండాలి. రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అందుకు నిబద్ధతతో పనిచేయాలి", అని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో నీటి పారుదల శాఖ ఈఈ అనన్య, డీఈఈ ఝాన్సీ, ఏఈఈ శ్రీరామ్, రాజీవ్ గాంధీ, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ప్రభుత్వం

- అసెంబ్లీలో ప్రశ్నించడమే నేరమా? బీఆర్ఎస్ నేతల ఆగ్రహం
- ప్రజా హామీల అమలుకు నిబద్ధతగా పోరాటం
- సస్పెన్షన్ ఉపసంహరించకపోతే గట్టిపోరు తప్పదన్న లింగాల కమల్ రాజు

**మధిర, మహా:** తెలంగాణ అసెంబ్లీలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు, ప్రజాస్వామ్య విలువలను మసకబార్చేలా మారుతున్న తీరు రాష్ట్ర రాజకీయాలలో పెనుచర్చకు దారి తీసింది. అసెంబ్లీలో ప్రభుత్వ తీరుపై గళమెత్తిన బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిని అక్రమంగా సస్పెండ్ చేయడంపై మధిరలో బీఆర్ఎస్ నాయకత్వం తీవ్రమైన నిరసన వ్యక్తం చేసింది. మధిర బీఆర్ఎస్ ఇంచార్జ్, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు నేతృత్వంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తన తప్పుడు విధానాలను ప్రశ్నించినందుకు కక్ష సాధింపు చర్యలకు దిగిందని బీఆర్ఎస్ నేతలు ధ్వజమెత్తారు.

**ప్రశ్నించడం నేరమా? – బీఆర్ఎస్ ఆగ్రహం**

సామాజిక న్యాయం, ప్రజా సమస్యలపై నిలదీసే ప్రతిపక్ష నేతలను అణచివేయాలనే దురుద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సస్పెన్షన్‌కు పాల్పడిందని లింగాల కమల్ రాజు ఆరోపించారు. అసెంబ్లీలో ప్రభుత్వానికి గవర్నర్ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయించామంటూ అవాస్తవాలను ప్రచారం చేయడాన్ని ప్రశ్నించినందుకు జగదీశ్వర్ రెడ్డిని అక్రమంగా సస్పెండ్ చేశారని పేర్కొన్నారు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ప్రశ్నించే స్వరాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని మండిపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ కీలక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరిగె శ్రీనివాసరావు, కటికల సత్యనారాయణ రెడ్డి, యన్నంశెట్టి వెంకటప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, షేక్ ఖాదర్, వేమిరెడ్డి పెదనాగి రెడ్డి, పల్లపాటి కోటేశ్వరరావు, ఆళ్ల నాగబాబు, పరిస శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, కొత్తపల్లి నరసింహారావు, షేక్ సైదా అబ్దుల్ ఖురేషి, కోట కోటేశ్వరరావు, వీరంశెట్టి సీతారామయ్య, కాకుమాను కృష్ణమూర్తి, కప్పగంతుల పట్టాభి రామశర్మ, బత్తుల శ్రీనివాసరావు, ఆవుల గోపి, సంపసాల కొండ, ఓరుగంటి విజయ్, షేక్ జాన్ సైదా, షేక్ మౌలాలి తదితరులు నిరసనకు మద్దతుగా కదిలివచ్చారు.

# జగదీశ్వర్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలి

**ముదిగొండ, మహా :** అసెంబ్లీలో సూర్యాపేట శాసన సభ్యులు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిపై అసెంబ్లీలో వేసిన సస్పెన్షన్ వేటును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ముత్తారంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు.శాసనసభలో ప్రశ్నించే గొంతుకు నొక్కడం,అప్రజాస్వామికమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి,నాయకులు బంక మల్లయ్య తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని బడ్జెట్లో వివిధ పథకాలకు నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.స్పీకర్ ని కాంగ్రెస్ ప్రభుత్వం అవమాన పరుచుకుంటుందని, సభ సాంప్రదాయాలు హక్కులు గురించి వివరిస్తున్న సందర్భంలో కాంగ్రెస్ మంత్రులు జోక్యం చేసుకొని రాద్ధాంతం చేయటం సరైనదికాదన్నారు. ఈసందర్భంగా కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వల్లభనేని ప్రభాకర్ రావు,మూల శ్రీనివాసరావు. నారపొంగు కిరణ్,మరీదు యల్లారావు,తాళ్ల రమేష్,అమరగాని రామారావు,లంజపల్లి బాబు, నారపొంగు వెంకటి ,నాదెండ్ల లక్ష్మయ్య,బంక నాగేశ్వరరావు,కుక్కల నాగరాజు,ఎల్ గోపి,ఎల్ ప్రసాద్,నారపొంగు నానయ్య,అడపా యోహాను, నారపొంగు పుల్లయ్య నారపొంగు ఏసోబు,ఎల్ ఉపేందర్,ఇరుకు ప్రశాంత్,నారపొంగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ముత్తారం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకులు

# కోలాటం భలే..భలే

## ఆకట్టుకున్న బంజారుల కోలాటం

- లోక్యతండాలో "హోలి" సంబురం షూరు
- పాల్గొన్న వేలాది మంది బంజారులు













**మహా, కూసుమంచి ;** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లోక్యతండా గ్రామంలో హోలి సంబురాలు ప్రారంభమైయ్యాయి.. దేశ వ్యాప్తంగా ఒక్క రోజు హోలి సంబురాలు జరుపుకుంటుంటే .. లోక్యతండాలో మాత్రం మూడు రోజుల పాటు ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుగుతుంటాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా లోక్యతండా బంజారులు హోలి వేడుకలను నిర్వహించడం ఆచారంగా వస్తుంది. మొదటి రోజు కోలాటం, రెండవ రోజు కామదాహనం, ఘూంఢ్, మూడవ రోజు రంగోలి వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలు గత వందేళ్ళుగా కొనసాగుతున్నట్లు బంజారులు చెబుతున్నారు. అందులో భాగంగానే ఈ ఏడాదీ హోలి సంబురాలు నిర్వహించారు. ఈ పండుగకు మూడు రాష్ట్రాల నుంచి బంధువులు, స్నేహితులు కచ్చితంగా వస్తుంటారు. విదేశాల్లో ఉన్నవారు, ఉద్యోగులు కూడా సెలవులు పెట్టి మరీ ఈ వేడుకలో హాజరవుతుంటారు.

**ప్రారంభమైన హోలి వేడుకలు..**

కూసుమంచి మండలం లోక్యతండా, జగ్మల్ తండాలో మూడు రోజుల హోలి సంబురాలు ప్రారంభమైయ్యా. బంజారుల పెద్ద గేరియా, కారోబార్ ఇద్దరు హోలి వేడుకలను డప్పు దరువేసి ప్రారంభించారు. గ్రామ నాయకులు మాజీ జడ్పీటీసీ వడ్తియా రాంచంద్రు నాయక్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్తియా సెత్రామ్ నాయక్, మాజీ ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్, శ్రీనివాస్, రాజు నాయక్, శ్రీను నాయక్ మరికొంతమంది పెద్దలు హోలి వేడుకలను ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా మొదటి రోజు గురువారం సాయంత్రం లోక్యతండా, జగ్మల్ తండాలో కోలాటం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ఆకట్టుకున్న కోలాటం, నృత్యాలు..**

రెండు తండాల్లో ప్రారంభమైన బజారుల కోలాటం చూపరులను ఆకట్టుకుంటుంది. బంజారా సంస్కృతి సంప్రదాయాలను అద్దం పట్టే విధంగా కోలాటం చేస్తూ బంజారులు సందడి చేశారు. లోక్యతండా, జగ్మల్ తండాలోని చౌరస్తాలో కోలాటమాడారు. వందలాధి మంది యువతీ, పెద్దలు, చిన్నారులు అందరు కలిసి బంజారా ఆటపాటలతో చెర్రా అంటూ కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. ఈ కోలాటానికి రాష్ట్ర నలుమూలల నుంచి బంధువులు, స్నేహితులు వచ్చి తిలకించారు. మహిళలు బంజారా నృత్యాలు చేశారు. ఆటా పాటలతో సందడి చేశారు. యువత కేరింతలు కొట్టారు. ఎంతో సందడిగా సాగింది..

**జగ్మల్ తండాలో సందడే సందడి..**

లోక్యతండా పంచాయతీ పరిధిలోని జగ్మల్ తండాలో హోలి సంబురాలు ఘనంగా జరిగాయి. మాజీ ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఎంతో సందడిగా కోలాటం కార్యక్రమం జరిగింది. యువకులు డ్యాన్సులతో సందడి చేశారు. మహిళలు డ్యాన్సులతో సందడి చేశారు.

**నేడు కామదాహనం, ఘూంఢ్..**

లోక్యతండాలో రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా కామదాహనం, ఘూంఢ్ కార్యక్రమాన్ని బంజారులు నిర్వహిస్తారు. తెల్లవారుజామున 3గంటలకు కుల పెద్దలు గేరియా, కారోబార్ లు ఇద్దరు కలిసి కామదాహనం ను ప్రారంభిస్తారు. రెండు తండాల్లో బంజారులందరు ఇంటికో కట్టే చొప్పున తీసుకొచ్చి కామదాహన స్థలంలో ఉంచుతారు. కుప్పగా పెట్టి, కుల పెద్దలు ప్రత్యేక పూజలు చేసి కామదాహనంను ప్రారంభిస్తారు. ఆ మంటల చుట్టు తిరుగుతూ పాటలు పాడుతూ, కేరింతలు కొడుతుంటారు. యువతా చెర్రా అంటూ కేకలు వేస్తారు. భలే చూడముచ్చటగా ఉంటుంది. అలాగే రెండు తండాల్లో గత హోలి పండుగ నుంచి ఈ హోలి పండుగ వరకు ప్రతి ఒక్కరి ఇంట్లో మెగా పిలగాడు జన్మిస్తే, ఆ మగబిడ్డకు నామకరణం చేసే పండుగనే ఘూంఢ్ అని పిలుస్తారు. మగ బిడ్డ పుట్టిన ఇంట్లో ఘూంఢ్ కార్యక్రమం చేస్తారు. కుల పెద్దలు పాటలు పాడుతూ, కోలాటమేస్తూ అన్నప్రాసన చేస్తారు. ఆ తరువాత ఆ బాలుడికి నామకరణం చేస్తారు.ఈ కార్యక్రమాన్ని కూడా బంజారా సంస్కృతి సంప్రదాయాలను అద్దం పట్టే విధంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

### కూసుమంచి లో అంబరాన్నింటిన

## హోలీ సంబురాలు

**కూసుమంచి, మహా :** కూసుమంచి మండలం హోలి సంబురాలు అంబురాన్ని అంటాయి. మండలం లోని కూసుమంచి, పాలేరు, జీళ్ళచెరువు, నాయకన్ గూడెంతో పాటు వివిధ గ్రామాలలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటేలా నిర్వహించారు. గ్రామాలలో యువత రంగులు చల్లుకుంటూ..హోలీ పండుగ ను ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. యువత, చిన్నారులు రహదారుల వెంట రంగుల కేళి ని అత్యంతం వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో హమాలీలు, వాళ్ళు కార్మికులు, యువత వేడుకలను ఘనంగా జరిపారు.